"నాకు సెలవు దొరకదండి. నేను రాలేను. విమలను పంపిస్తానులెండి" అన్నాడు రఘు.

"మీరు ప్రయత్నించండి. దంపతులు ఇద్దరూ వస్తే బాగుంటుంది."

"ఇవి ఇన్‌స్పెక్షన్ రోజులండీ, సెలవు కుదరదు" అంటూ చేతులు కడిగేసుకుని, భార్యవంక అర్థవంతంగాచూసి "టైము అయింది, నే వెళ్తానండి" అంటూ వెళ్ళిపోయాడు.

ఇదంతా ఏమిటో అర్థంకాలేదు ప్రభాకరానికి. మధ్యాహ్నం నెమ్మదిగా విమలను కదిపాడు అసలు విషయం తెల్సుకునేందుకు. "ఏమీలేదు బాబాయి" తప్పించుకోవటానికి ప్రయత్నించింది. "చెప్పమ్మా ఫర్వాలేదు" అంటూ ఆమెను బుజ్జగించాడు.

"బాబాయి, పెళ్ళిలో ఇస్తానన్న కాదు కొవి ఇవ్వలేదుట. అందుకని నన్నిక్కడనుండి పంపించే



# కొడుకు చేసిన కర్తవ్యం

కరుణ

తన బాధ్యత తీర్చుకున్నట్టుగా మెల్లగా, బాధగా, బరువు తీర్చుకున్నట్టుగా, ఒక్క మూలుగు మూలిగి ఆగింది రైలు స్టేషనులో. రైలుదిగి స్టేషను బయటకు వచ్చాడు ప్రభాకరం. తనకోసం ఎవరైనా వచ్చారేమో అని నలువైపులా చూశాడు. అటువంటిఛాయలు ఎక్కడా కనిపించలేదు. కొద్దిసేపు ఎదురుచూశాడు అతను. చివరకు టాక్సీ చేసుకొని తానే బయలుదేరి వెళ్ళాడు.

"నువ్వా బాబాయి, ఏమిటీ ఉత్తరమైనా వ్రాయలేదు?" అంటూ ఆహ్వానించింది ప్రభాకరం అన్నకూతురు విమల. కాళ్ళు కడుక్కోవటానికి నీళ్ళిచ్చిన తరువాత ఇప్పుదేవస్తానంటు లోపలికి వెళ్ళింది విమల.

చుట్టూ పరికించి చూశాడు ప్రభాకరం. చక్కని సోఫాసెట్టు, గోడలమీద అందంగా అలంకరింపబడిన తైలవర్ణపు చిత్రాలు, బయట చక్కటి చిన్నతోట "చాలా బాగుంది" అనుకున్నాడు. తృప్తిగా ఒక నిట్టూర్పు విడిచాడు ప్రభాకరం. "బాబాయి వచ్చాడని" నెమ్మదిగా అంటున్నమాటలు వినిపించాయి అతనికి లోపలినుండి. "కారుసంగతి ఏంచేశాడాయన?" అన్నమాట అతని చెవులకు సోకకుండాపోలేదు? జవాబు ఏమి వస్తుందో అని ఎదురు చూశాడు. అంతా నిశ్శబ్దంగానే వున్నది. "హల్లో మామగారు! ఇదేనా రావటం, కులాసాగా ఉన్నారా!" అంటూ పలకరించాడు, డ్రాయింగ్ రూములోకివస్తూ అల్లుడు రఘు.

భోజన సమయంలో తను వచ్చిన అసలు సంగతి చెప్పాడు ప్రభాకరం.

స్తారుట. అంటున్నారు ఆయన" వెక్కి వెక్కి ఏడవసాగింది.

అతని మూర్ఖపు పట్టుదలకు కోపం వచ్చింది ప్రభాకరానికి.

"హూ...?" కొద్దిసేపు ఆగాడు అతను. తను అంత డబ్బు ఎక్కడనుండి తేగలడు అని ఆలోచించసాగాడు.

"నాన్న ఉంటే ఇలా చేసేవారా బాబాయి" అన్నది విమల.

ఆమె ప్రశ్న ప్రభాకరానికి చాలా బాధ కలిగించింది. పెంచి పెద్దచేసిన అన్న కూతురు ఇలా అంటుందని తను అనుకోలేదు. ఇప్పుడు కొవి ఇవ్వనని అన్నాడా తనకు మాత్రం ఎవరున్నారు? సాయంత్రం రఘుకూడా అదే విషయం మాట

డాడు. చివరకు అతను కారు ఇస్తేనే మా యింటికి రండన్న భావంతో మాట్లాడాడు. ఇంక అతనికి అక్కడ ఉండబుద్ధికాలేదు.

* * *

డబ్బు కోరకు ప్రయత్నము చేద్దామని తమ్ముడి ఇంటికి వచ్చిన ప్రభాకరాన్ని చూడగానే 'మళ్ళీ వచ్చాడు శని' అన్న మొహం పెట్టింది మరదలు. తమ్ముడు ముభావంగా ఉంటున్నాడు. అంతగా మాటాడలేదు.

"చలపతి, పదివేలు కావాలిరా"

ఎందుకన్నట్టు మొహం పెట్టాడు చలపతి.

"నేను ఇప్పుడు పైడాగ్ నుంచి వస్తున్నాను. కారు ఇవ్వని పక్షంలో దాన్ని ఇంటికి పంపిస్తాడట" వివరించాడు ప్రభాకరం.

విసవిస లోపలికి వెళ్ళింది మరదలు.

"నా దగ్గర ఎక్కడ ఉంది అన్నయ్యా ?"

"అది కాదురా చలపతి, ఆ పిల్ల ఉసూరు మన కూడదురా."

"సరే, చూస్తాను." అన్నాడు.

పిల్లలతో కాస్సేపు మాట్లాడి, తను తెచ్చినవి వాళ్ళకు ఇచ్చి, చాలసేపు కాలక్షేపం చేశాడు. ఆలోచనలతో విసిగిపోయిన ప్రభాకరానికి ఆరాత్రి నిద్ర పట్టలేదు. ఆ నిశ్శబ్దంలో ఏదో సంభాషణ వినిపించింది. శ్రద్ధగా విన్నాక అది తమ్ముడు, మరదలని గుర్తించాడు.

"అయితే ఏం చేద్దాం"

"ఏమండి. ఆ పిల్ల పెళ్ళికి మనం ఖర్చుపెట్టింది ఎంత ? పదిహేనువేలు. ఆ అప్పు తీరుస్తూనే ఉన్నాము. మనకా నలుగురు పిల్లలు ఉన్నారు. ఇంకా పదివేలు అప్పుచేసి. ఉన్నదంతా ఆవిడ మొహాన్నే పెడితే..." బొంగురుపోయింది కంఠం "నేనూ నా పిల్లలు ఏమయిపోతాం ? ఇవాళ్ళ ఇదంటారు, రేపు ఇంకొకటి అంటారు, అవన్నీ మీఅన్నయ్య తీర్చటం, మీరు మీఅన్నయ్యవున్నది చాలక అప్పుచేయటం బాగానేవుంది" మాట్లాడలేదు చలపతి. 'ఆయనకు పిల్లలా, పెళ్ళామా? ఎవరున్నారు కనుక, ఆయనే చేసుకుంటాడు అప్పులన్నీ. మీరు ఏమి మాట్లాడకండి. ఇంకా అప్పు చేశారంటే నేను, నా పిల్లలు చస్తాం" అంటూ బెదిరించిందామె

పరోక్షంగా వింటున్న శ్రోతకు తనకు 'పిల్లలా పెళ్ళామా' అన్న మాట చాలా బాధ కలిగించింది. తనకు ఎవ్వరూ లేరా ? వాళ్ళందరి కోసం తను పడ్డ శ్రమ, చూపిన శ్రద్ధ, తన భార్యమీద వెయ్యోవంతో చూపివుంటే ఆమె చనిపోయి ఉండేది కాదు. ప్రేమించి పెళ్ళాడిన భార్య ఎంతోసహనం చూపింది. ఈవిధంగా తన కర్తవ్య నిర్వహణకు అడ్డురాలేదు. అయితే తనమీద, తన సంసారం మీద కొద్దిపాటి మమకారం చూపమంది. ఆ రోజు గుర్తుకు వచ్చింది ప్రభాకరానికి- జీవితంలో మరపురాని, భయంకరమైన రోజు.

* * *

తన అన్నయ్య కూతురు విమల పెళ్ళి నిశ్చయమైందన్న ఆనందంలో టాక్సీ దిగాడు ప్రభాకరం. కాంపౌండులోకి అడుగు పెట్టగానే అతనికి గుర్తుకు వచ్చింది-తను బయలుదేరేటప్పుడు పెద్దవాడు తీవ్ర జ్వరంలో ఉన్నట్టు - "లతా" అంటూ లోపలికి వచ్చాడు. జవాబులేదు. అతనికి భయంవేసింది. పిల్లవాడు ఎలా ఉన్నాడో అని గదిలోకి వచ్చిన ప్రభాకరం ఒక్కసారి ఆగిపోయాడు. మంచంమీద పడివున్న లత. ఆ ప్రక్కనే పడివున్న కాగితాలు. తన భార్య శాశ్వత నిద్రపోయిందని తెలుసుకునేసరికి నిశ్చేష్టుడయ్యాడు. నెమ్మదిగా ఆ ఉత్తరం చేతిలోకి తీసుకుని విప్పిచూశాడు.

ప్రభాకర్ :

ఇది మీకు మీ భార్య రాసే ఆఖరిలేఖ. వైద్య సదుపాయంలేక మీ పుత్రుడు అస్తమించాడు. నా ఆశలు. జీవితానందం వాడితోనే వెళ్ళిపోయాయి. ఇక యీ లోకంలో యెవరికోసం బ్రతుకను నేను ? అందుకని ఈ పనికి సాహసిస్తున్నాను. - ఇది మీకు ఎటువంటి బాధను కలిగించదు. మీ కర్తవ్యనిర్వాహణకు యెటువంటి అడ్డంకు ఉండబోదు. ఇంటికి వెళ్ళాలన్న ఆలోచనలతో మీకు పనిలేదు. విసుకు,చిరాకు చూపనక్కరలేదు. మీ తల్లి తదితరుల సమక్షంలో ఆనందించండి. వాళ్ళ అభివృద్ధికై మీకు కావలసినంత టైము. భార్య, సంసారం మీకు లేవు. ఒకడు పురిటిలోపోయాడు. ఒకడు తండ్రి డాక్టరు అయివుండి కూడా సమయానికి ఎలాంటి సహాయంలేక చనిపోయాడు. ఇక భార్య ఆత్మహత్యచేసుకుంది. ఆనందంగా గడపండి.

ప్రభాకర్ : అసలు మీరు ఎందుకు పెళ్ళిచేసుకున్నారు ? మీకు భార్యమీద ప్రేమ అన్నదివున్నదా పెళ్ళి అయిన కొత్తలో. మీవాళ్ళను నిరసనగా చూసినా, వాళ్ళనుంచి మిమ్మల్ని వేరు చెయ్యడానికి ప్రయత్నించినా మీరు నాకు దక్కరని అన్నారు. మీకు చాలాభయం, లోకం ఏమను కుంటుందో అని. దిక్కు లేని అన్నయ్య కూతురుని, తండ్రిలేని తమ్ముడిని చూడక పోతే పెద్దవాడు ఏమి చెయ్యలేదని సంఘం అడిపోసుకుంటుందని మీ బాధ. సమాజంలో వాళ్ళను పైకి తెచ్చానన్న పేరు మనకు కావాలి, ఆ కోరికకు మీసంసారాన్ని బలిఇచ్చారు. నిర్లక్ష్యం చేశారు. భార్య మనసు తెలుసుకోలేక పోయారు.

భార్యగా నాకు అనుగుణంగా నడుచుకుందామనుకున్నాను. దానికి నా శాయశక్తులా ప్రయత్నించాను. వారు చాలా సంస్కారవంతులు. నా కర్తవ్యాన్ని మరువలేదని సంతోషించాను. కానీ విద్యుక్త ధర్మం నిర్వహించడంలో మీ కుటుంబానికి వారు చేయవలసిన కనీస ధర్మాలు మరిచారు. సంవత్సరాలు వేచి చూశాను భార్యను గుర్తిస్తారని కాని అది జరుగలేదు. పెద్దవాడు పుట్టాడు. రెండోవాడి పురిటి సమయం, తోడు ఎవ్వరూలేరు, అటువంటి సమయంలో మీ తమ్ముడు ఉద్యోగ ప్రయత్నంమీద వెళ్ళారు. ఫలితం పురిటిలోనే వాడి మరణం. మీకు మీభార్యమీద చూపవలసిన దయలేదు.

వారం రోజుల క్రితం పెద్దవాడికి జ్వరంగా ఉంటే డాక్టరుని పిలిపించమని చెబుతున్నా వినలేదు కనీసం మీరైనా చూడలేదు. అన్నకూతురు విషయంలో ఉన్న శ్రద్ధ కొడుకుమీద లేదు. ఆమె పెళ్ళి విషయమై ఎంత మొత్తుకున్నా వినకుండా వెళ్ళిపోయారు. ఆ రాత్రి తగ్గిపోయిందనుకున్న జబ్బు తిరగబెట్టింది. క్షణాలమీద పోయాడువాడు. ఏ తల్లికైనా కొడుకు మృతిచూస్తూ నిస్సహాయంగా చూసే గతి పడుతుందా ? చెప్పండి ! చెప్పండి !

మీమీద ఎలాంటి కోపములేదునాకు. ఎంతో ప్రేమించాను మిమ్మల్ని. కానీ మన జీవితం ఇలా పరిణమిస్తుందని అనుకోలేదు. ఒక విషయం, మీరు ఎంతో ఇదిగా పైకి తీసుకువచ్చిన వాళ్ళెవరూ మీకు తోడుగారారు. ఎలాంటి సహాయం చెయ్యరు. ఇది చెబుతున్నందుకు ఏమీ అనుకోకండి. అయినా చనిపోయిన దానిమీద ఏమనుకుంటారు.

ప్రభాకర్ ! బహుశ నేనే మిమ్మల్ని అర్థంచేసుకోలేక పోయానేమో. మళ్ళీ పెళ్ళి చేసుకోమ్మనమని నేను అనను! చేసుకుంటే ఆమెపట్ల కనీసం మానవ ధర్మాలు చూపండి. ఈ ఉత్తరం మీకు చేరుతుందోలేదో మీరు తిరిగి ఎప్పుడువస్తారో. వినుగని పించకపోతే చదవండి. కళ్ళు మూతలు పడుతున్నాయి ఇక ఉంటాను.

మీ,
లత.

లతా ! తలపట్టుకుని కూర్చున్నాడు ప్రభాకరం. చేతులు కాలినతరువాత ఆకులు పట్టుకుంటే ఫలితం ఏమీ ఉండదు. చివరకు లత వ్రాసిన విషయం నిజమైంది. విమల ఇంటికి రావడంలేదు. చలపతి ఎప్పుడు వదులుతాడా అని చూస్తున్నాడు. ఎవరికోసం ఇదంతా ? వెక్కి వెక్కి ఏడవసాగాడు ప్రభాకరం.

* ఓ పంతులుగారివద్ద ట్యూషను కు చదువుకుంటున్న పరమానందయ్య మార్కు శిష్యుడు. ఓ రోజు పంతులుగారి దొడ్లోకి గాడిద రావడం చూచి,

"మాష్టారు గాడిద వచ్చింది" అన్నాడు.

"వెధవ కుంఖ, గౌరవంగా పిల్చి నెమ్మదిగా వివరంగా మాష్టారుగారు....దొడ్లోకి.... గాడిద వచ్చిందండి చెప్పలేవు .... " అని మందలించాడు.

నాలుగ్రోజుల తర్వాత, పంతులుగారు కాల్చి పారేసిన చుట్టపీక వెళ్ళి ప్రక్కనే వున్న గడ్డివామిమీది పడగా చూసి,

"మహారాజశ్రీ గౌరవనీయులైన శ్రీ మాష్టారుగారి దివ్యసముఖమునకు తమ శిష్యపరమాణువు పాలిక వెంకట సూర్య సత్య వరప్రసాదరావు విన్నవించుకొను విన్నపము ఏమనగా, తమ స్వహస్తములతో తయారు చేసుకొని కాల్చి పారవేసిన లంకపొగాకు చుట్టపీక, మీచేత విసరబడినదై మన గడ్డివామిమీద పడి గాలికి నిప్పు రగులుకొనగా, గడ్డివామి తగులబడుచున్నది...." అప్పటికే గడ్డివాము సగం పైగా పరుపరాంప్రీతి అయింది !